నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

సోమవారం 20 నవంబర్ 2023

MONDAY, NOVEMBER 20, 2023

HYDERABAD

పేజీలు PAGES : 12




## భక్తిశ్రద్ధలతో ఛర్ పూజ

ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి చెరువు వద్ద ఉత్తర భారతీయులతో కలిసి భక్తిశ్రద్ధలతో ఛర్ (షష్టి) పూజ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తదితరులు

- చర్లపల్లి, నవంబర్ 19



### కేటీఆర్ రోడ్ షోలతో క్యాడర్‌లో ఉత్సాహం

- గ్రేటర్‌లో టాప్‌గేరులో కారు ప్రచారం
- మాటల తూటాలు పేలుస్తున్న మంత్రి కేటీఆర్
- అభివృద్ధిని వివరిస్తూ.. ప్రజలను అప్రమత్తం చేస్తూ
- సూటిగా.. సుస్పష్టంగా.. ఆకట్టుకుంటున్న ప్రసంగాలు

# తారక రాముని మాటే మంత్రం

గ్రేటర్‌లో బీఆర్ఎస్ ప్రచారం టాప్ గేరులో ముందుకెళ్తున్నది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ రోడ్‌షోలు క్యాడర్‌లో నూతనోత్సాహాన్ని నింపుతున్నది. తొమ్మిదేండ్ల అభివృద్ధిని వివరిస్తూనే.. ప్రతిపక్షాలు వస్తే ఏమవుతుందో కూడా మంత్రి కేటీఆర్ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. మాటల తూటాలను పేలుస్తూ.. సూటిగా.. సుస్పష్టంగా సాగుతున్న ప్రసంగాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తున్నది. మంత్రి మాటలు విపక్ష పార్టీల అభ్యర్థులకు మూలిగే నక్కపై తాటిపండు అన్నట్లుగా తయారయ్యాయి. ఇప్పటికే తమకు సరైన ప్రచారం లేదని ఆవేదన చెందుతున్న విపక్ష పార్టీల నాయకులకు మంత్రి కేటీఆర్ రోడ్‌షోలకు వస్తున్న స్పందనతో దింపుడు కళ్లెం ఆశలు కూడా గల్లంతయ్యాయి.

12

- సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ)



జూబ్లీహిల్స్‌లో రోడ్‌షోలో పాల్గొన్న మంత్రి కేటీఆర్ (ఫైల్)



రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు



పహాడీషరీఫ్‌లో ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి



రాంనగర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



సిక్‌చౌనీలోని గురుద్వార్‌లో ప్రార్థనల్లో పాల్గొన్న ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

# సమానత్వమే సర్కారు అభిమతం

- సకల జనుల మద్దతు బీఆర్ఎస్‌కే
- ప్రార్థనా మందిరాల్లో అభ్యర్థుల పూజలు

ప్రజల ఆదరాభిమానాలే దీవెనలు

హైదరాబాద్ మహానగరం ఓ మినీ ఇండియా. సర్వమతాలు.. సకల జనుల సమ్మిళితం. అందరి సంక్షేమమే సర్కారు అభిమతం. అందుకే తొమ్మిదిన్నరేండ్ల పాలనలో కులం కొట్లాట లేదు.. మతం పంచాయితీ లేదు. అభివృద్ధి చోదకులం.. సంక్షేమ సారథులం అంటూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ నగరాన్ని విశ్వనగరం దిశగా అడుగులు వేయిస్తున్నారు. అందుకే సకల జనాలు సారు.. కారు.. మళ్లీ మనదే సర్కారు అంటూ దీవెనార్తులు అందిస్తున్నారు. ఎన్నికల్లో మళ్లీ గెలవాలని వివిధ ప్రార్థనా మందిరాల్లో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నది. ప్రజల ఆదరాభిమానాలే మాకు దీవెనలు అంటూ అభ్యర్థులు ముందుకు సాగుతున్నారు.

లోపలి పేజీల్లో..